గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 27-11-2020**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2020-11-27 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2020-11-28 | 2020-11-29 | 2020-11-30 | 2020-12-01 | 2020-12-02 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 17.0 | 7.0 | 6.0 | 7.0 | 17.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 26.5 | 27.5 | 27.1 | 29.3 | 28.4 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 19.8 | 19.2 | 19.3 | 19.5 | 20.2 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 95 | 95 | 95 | 93 | 96 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 76 | 72 | 75 | 71 | 91 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 18.6 | 21.0 | 19.9 | 16.8 | 15.1 |
| గాలి దిశ (డిగ్రీ) | 68 | 68 | 63 | 62 | 52 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 5 | 6 | 7 | 8 | 8 |

## వాతావరణ సూచనలు :

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై ఉండి ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 26-29 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రతలు 19-20 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

నివార్ తుఫాన్ ప్రభావంతో పొలాల్లో తడిచిన వరి పనలను వర్షం వెలసిన వెంటనే నీటిని వెలుపలకి పంపి 5 శాతం ఉప్పు నీటి ద్రావణాన్ని పిచికారి చేసుకున్నట్లైతే గింజ రంగు మారకుండ వుండి మొలకెత్తకుండా అరికట్టుతుంది.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

తుఫాను ప్రభావంతో పొలాల్లో నిలిచిన నీటిని త్వరగా వెలుపలికి పంపి పొలాన్ని ఆరబెట్టాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • నివర్ తుఫాన్ ప్రభావంతో దాదాపు అన్ని మండలాల్లో విస్తారంగా వర్షాలు కురిసి ఉన్నందున రైతులు నేలలో తేమ అధికంగా వున్నప్పుడు వేరుశనగ విత్తడం వలన మొలక కుళ్ళు ఆశించే అవకాశం వుంది. కనుక వేరుశనగ విత్తేందుకు డిసెంబర్ మొదటి పక్షం వరకు అవకాశం ఉన్నందున రైతులు తొందరపడకుండా నేలలో పంట విత్తుటకు తగినంత తేమ ఉన్నప్పుడే విత్తుకోవాలి. • సిఫారసు మేరకు సరైన రకాలను ఎన్నుకొని ఎకరాకు 60-80 కిలోల విత్తనాన్ని చదరపు మీటరుకు 44 మొక్కలు ఉండేలా తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
| --- | --- |
| వరి | • ప్రస్తుతం కురిసిన వర్షాలకు నారు మడులు మరియు ప్రధాన పొలాల్లో నిలిచినా నీటిని పొలం నుంచి వెలుపలకు పంపి వర్షం బాగా తగ్గి పొడి వాతావరణం వున్న రోజున పిలక దశలో వున్న వరి పంటలో ఎకరాకు 15 కిలోల యూరియా మరియు 15 కిలోల పొటాష్ ను వెదజల్లుకోవాలి. • జిల్లాలో పక్వ దశ మరియు కోత దశలో వున్న వరి పంటలో నీటిని బయటకు పంపి వెన్నుల పై 5 శాతం ఉప్పు నీటి ద్రావణాన్ని పిచికారి చేసుకున్నట్లైతే గింజ రంగు మారకుండ వుండి మొలకెత్తకుండా అరికట్టుతుంది. • నారు మడులలో తాటాకు పురుగు మరియు మచ్చ తెగుళ్ళ నివారణగా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేక) హెక్సాకొనజోల్ 2 మి.లీ./లీ. నీటికి చొ.న కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. • నారు మడులు పూర్తిగా పాడైతే తిరిగి క్రొత్త నారు మడులు పోసుకొనే రైతులు స్వల్పకాలిక రకాలైన ఎన్.ఎల్.ఆర్.-34449, ఎమ్.టి.యు-1010 వంటి రకాలను ఎన్నుకొని ఎకరాకు 25-30 కేజీల విత్తనం చొ.న విత్తనశుద్ధి చేసి విత్తుకోవాలి. |
| వరి | ప్రస్తుతం మబ్బులతో కూడిన వాతావరణం గాలిలో అధిక తేమ శాతం మరియు గత మూడు రోజుల నుంచి కురిసిన వర్షాలకు వరిలో పొడ తెగులు మరియు బాక్టీరియా ఆకు ఎండు తెగులు ఆశించే అవకాశం వుంది. • పొడ తెగులు నివారణగా ప్రోపికొనజోల్ 1 మి.లీ. (లేక) హెక్సాకొనజోల్ 1 మి.లీ. / లీ. నీటికి చొ.న కలిపి 15 రోజుల కొకసారి రెండు పర్యాయాలు మందు ద్రావణాన్ని పంట పై పిచికారి చేసుకోవాలి. • బాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణగా పై పాటుగా వేయు నత్రజని ఎరువును తాత్కాలికంగా నిలిపి పొలంలో నీరు ఎక్కువ రోజులు నిలువ ఉండకుండా మురుగు నీటి కాలువల ద్వారా వెలుపలకు పంపాలి. • ప్రస్తుతం కురిసిన వర్షాలకు వరిలో గింజ రంగు మారి నల్ల నొక్కు తెగులు ఆశించే అవకాశం వుంది. వర్షం ఆగిన వెంటనే నివారణగా ప్రోపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి చొ.న కలిపి వెన్నులు తాడిచేల పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | • ప్రస్తుతం తేమతో కూడిన చల్లని వాతావరణం అధిక తేమ కొత్తగా నాట్లు వేసిన టమాటో పంటలో ముందుగా ఆశించు ఆకు మాడు తెగులుకు అనుకూలం. నివారణగా మాంకోజెబ్ (లేదా) క్లోరొథలోనిల్ 2 గ్రా. (లేదా) ప్రోపికొనజోల్ 1 మి.లీ. లీటరు నీటికి చొ.న 15 రోజుల వ్యవధిలో రెండు లేక మూడు సార్లు పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
| --- | --- |
| మామిడి | • ప్రస్తుతం కురిసిన వర్షాలకు అనేక చోట్ల మామిడి పంటలో పోషక లోపము కనబడే అవకాశం వుంది. నివారణగా రైతులు ఎరువులు వేసుకుని సూక్ష్మ పోషక లోప నివారణగా లీటరు నీటికి 5 గ్రా. జింకు సల్ఫేట్ + 2.5 గ్రా. ఫెర్రస్ సల్ఫేట్ + 2 గ్రా. బోరాక్స్ + 2 గ్రా. కాల్షియమ్ సల్ఫేట్ + 3 గ్రా. మెగ్నీషియం సల్ఫేట్ కలిపి పిచికారి చేసుకోవాలి. |
| బొప్పాయి | • గాలికి దెబ్బ తిన్న, వాలిపోయిన, విరిగిన కొమ్మలను ఏటవాలుగా కోసి బ్లైటాక్స్ పూయాలి. లేత తోటల్లో మొక్కలకు ఊతం ఇవ్వాలి. • పొటాషియం నైట్రేట్ 10 గ్రా. లీటరు నీటికి చొ.న కలిపి 15 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి. • వేరుకుళ్ళు తెగులు రాకుండా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రా. లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్ళను తడపాలి. • శిలీంధ్ర తెగుల్ల ఉధృతి పెరగకుండా లీటరు నీటికి 1 గ్రా. కార్బండిజెం చొ.న కలిపి మొక్కలపై పిచికారి చేయాలి. |
| అరటి | • పొలంలో వున్న నీటిని బయటకి పంపాలి. గెలలున్న చెట్లకు ఊతం ఏర్పరచి, పక్వానికి వచ్చిన గెలలపై అరటి ఆకులు కప్పి 15-20 రోజుల్లో గెలలు కోసుకోవాలి. • వరద నీరు పోయిన తరువాత భూమి పైపొర గట్టిపడుతుంది కనుక అంతరకృషి చేయాలి. • పొటాషియం నైట్రేట్ 10 గ్రా. లీటరు నీటికి లేదా యూరియా 20 గ్రా. 1 మి.లీ. శాండోవిట్ చొ.న కలిపి 15 రోజుల వ్యవదిలో రెండు సార్లు పిచికారి చేయాలి. • పడిపోయిన మొక్కలను తొలగించి, వచ్చిన పిలకల్లో రెండు మంచి పిలకలను ఉంచుకోవాలి. కోతకు సిద్ధంగా వున్న గెలలను వీలయినంత త్వరగా కోసుకోవాలి. |
| మిరప | • ప్రస్తుతం కురిసిన వర్షాలకు మిరప నారు మడులల్లో నారు కుళ్ళు తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా 3 గ్రా. కాపర్ ఆక్సీ క్లోరైడ్ లీటరు నీటితో కలిపి లేదా 1 శాతం బోర్డో మిశ్రమంతో కలిపి పిచికారి చేయాలి. |